GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 03-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# వడ్డేపల్లిలో 'ఎల్లమ్మ కుంట' కబ్జా..! కలకలం..!!




## కబ్జా వివాదం.. కీలక అంశాలు

- మరి కబ్జాదారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు ఎప్పుడు తీసుకుంటారు.
- ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్ పరిధిలోనే కుంట ఉన్నట్లు అధికారుల ప్రాథమిక నిర్ధారణ కుంటను చదును చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన కబ్జా దారు
- మూడేళ్లుగా కోర్టుల చుట్టూ బాధితులు, నక్షా బాట కూడా కబ్జా చేశారన్న ఆరోపణలు
- కబ్జాదారులపై కఠిన చర్యలు కోరుతున్న గ్రామస్తులు
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారుల దృష్టి
- కుంటను పునరుద్ధరించాలని స్థానికుల డిమాండ్
- పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు: ఇరిగేషన్ అధికారి
- ఆక్రమణలపై రెవెన్యూ శాఖ విచారణ.. ఆపై నజర్

"ప్రభుత్వ భూములను కాపాడాలి... ఎల్లమ్మ కుంటను యధాతథంగా పునరుద్ధరించాలి."
– గ్రామస్థుల డిమాండ్


రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న తరుణంలో సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి--ఎల్లమ్మగూడ రెవెన్యూ గ్రామంలో ఎల్లమ్మ కుంట కబ్జా వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్వే నంబర్లు 161, 466, 467 పరిధిలో సుమారు 2 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఎల్లమ్మ కుంటను పూర్తిగా చదును చేసి ఆనవాళ్లు లేకుండా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుడు నాయినేని వెంగల్‌రావు ఫిర్యాదు మేరకు, ఇందిరాదేవి అనే మహిళ ప్రభుత్వ కుంటను తన పట్టా భూమిగా పేర్కొంటూ చుట్టూ ఫెన్సింగ్ వేసి ఆక్రమించారని, అదే ఫెన్సింగ్‌లో తనకు చెందిన సుమారు 15 గుంటల భూమి కూడా చేరిందని ఆరోపించారు.

మిగతా 6లో

## గ్రామస్థుల ఆరోపణలు

- కుంటతో పాటు నక్షా బాటను ఆక్రమించాదు.
- ప్రభుత్వ భూమలను పైవేటు వారి సొంతంగా మార్చే శారు.
- మూడేళ్లుగా న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం.
- గ్రామంలో నీటి వనరులు అంతరించిపోతున్నాయి.
- భవిష్యత్తులో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది.

## గూగుల్ మ్యాప్‌లో ఎల్లమ్మ కుంట – గతం మరియు ప్రస్తుతం




- కుంట ఆనవాళ్లు మాయం అయ్యాయి.
- మట్టి నింపి చదును చేశారు.
- ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.
- నక్షా బాటను కూడా కబ్జా చేశారు.

## అధికారుల స్పందిన

పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు ప్రారంభించాము. ఎల్లమ్మ ఎఫ్‌టీఎల్ అంశాలను రెవెన్యూ శాఖతో కలిసి పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటాము.
– ఇరిగేషన్ అధికారి

## రెవెన్యూ శాఖ చర్యలు

- ఆక్రమణలపై సమగ్ర విచారణ ప్రారంభం.
- సంబంధిత పత్రాలను సేకరిస్తున్నాం.
- ఎఫ్‌టీఎల్, ప్రభుత్వ భూముల అంశాలపై తహసీల్దార్ స్థాయి నివేదిక.
- విచారణ అనంతరం కబ్జాదారులపై చట్టపరిమైన చర్యలు తప్పవు.

**గ్రామస్థుల డిమాండ్**
ఎల్లమ్మ కుంటను యధాతథంగా పునరుద్ధరించాలి
కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి..!

# బీవీఆర్ఐటీలో ఘనంగా 26వ స్నాతకోత్సవం

- 1,510 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం
- ప్రతిభావంతులకు స్వర్ణ పతకాలు, విశిష్ట అవార్డులు
- గడ్డం సాయి లిఖిత్ కుమార్ రెడ్డికి బి.వి. రాజు మెమోరియల్ అవార్డు
- గోపిశెట్టి సౌమ్యకు బెస్ట్ అవుట్‌గోయింగ్ అకడమిక్ అవార్డు
- జీవితాంతం నేర్చుకునే తత్వం అలవరచుకోవాలి: డా. ఎ. జయలక్ష్మి
- సామర్థ్యం, అనుకూలతతోనే విజయాలు: రవిచంద్రన్ రాజగోపాల్
- ప్లేస్‌మెంట్లు, పరిశోధనల్లో బీవీఆర్ఐటీ కొత్త మైలురాళ్లు
- బాధ్యతాయుతమైన యువ ఇంజినీర్ల తయారీయే లక్ష్యం

2లో

# ఖమ్మం–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేపై రాకపోకలకు గ్రీన్ సిగ్నల్

- దేవరపల్లి రహదారిపై ప్రయాణించిన మంత్రి తుమ్మల
- నితిన్ గడ్కరీ అనుమతితో సాకారమైన ప్రాజెక్టు
- రూ.3,573 కోట్లతో నిర్మాణం పూర్తి
- హైదరాబాద్ నుంచి ఉత్తరాంధ్ర, పశ్చిమ బెంగాల్‌కు ం నేరుగా అనుసంధానం
- ప్రయాణ సమయం సగానికి తగ్గింపు
- ఆరు గంటల నుంచి రెండున్నర గంటల్లో
- రైతులు స్థానికలకు ఉపాధి రవాణా వరం
- 2017 నుంచి నిరంతర పర్యవేక్షణ
- ఫలించిన మంత్రి తుమ్మల కృషి

2లో



# ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేపై రాకపోకలకు గ్రీన్ సిగ్నల్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలుగు రాష్ట్రాల ప్రజలు దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైటెక్ హైవేపై రాకపోకలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదంతో రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా దేవరపల్లి రహదారిపై ప్రయాణించి పరిస్థితిని పరిశీలించారు. తెలంగాణ తొలి రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి తుమ్మల చిరకాల స్వప్నం ఎట్టకేలకు నెరవేరింది. మంత్రి తుమ్మల ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 1న అధికారులు రాకపోకలకు అనుమతించారు. అనధికారికంగా ప్రజల రాకపోకలు కొనసాగడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఈ రహదారిపై ప్రయాణించడం విశేషం.

### తుమ్మల కృషి ఫలితం: 2017 నుంచి నిరంతర పర్యవేక్షణ

కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుమతి మంజూరు చేయగా, అప్పటి కేంద్ర రహదారుల కార్యదర్శి గిరిధర్ (ఐఏఎస్) సహకారంతో 2017లోనే డీపీఆర్ సిద్ధం చేయించి, 2018 నాటికే భూసేకరణ పూర్తి చేయించడం ద్వారా మంత్రి తుమ్మల ఈ ప్రాజెక్టుకు వేగం అందించారు. టెండర్ల దశ నుంచి పనుల పూర్తి వరకూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ధ్వంసలాపురం, కల్లూరు, వేంసూర్ వంటి కీలక ప్రాంతాల్లో కొత్త ఎగ్జిట్ పాయింట్ల మంజూరుపై ప్రత్యేకంగా కృషి చేసి సాధించారు. దీనిపై స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### రూ.3,573 కోట్లతో నిర్మాణం - 165 కి.మీ. పొడవు

భారత్‌మాల ఎకనామిక్ కారిడార్ పథకం కింద నిర్మించిన ఈ రహదారి తెలంగాణలోని ఖమ్మం జిల్లా తల్లంపాడు వద్ద ప్రారంభమై, ఏపీలోని రాజమండ్రి సమీపంలోని దేవరపల్లి వద్ద (జాతీయ రహదారి-16పై) ముగుస్తుంది. మొత్తం 165 కిలోమీటర్ల పొడవులో - తెలంగాణలో 90 కి.మీ., ఏపీలో 75 కి.మీ. మేర ఈ రహదారి విస్తరించి ఉంది. ఈ మార్గం అందుబాటులోకి రావడంతో హైదరాబాద్-రాజమండ్రి-విశాఖపట్నం మధ్య ప్రయాణికులు విజయవాడ మీదుగా వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. తద్వారా సుమారు 56 కిలోమీటర్ల దూరం, సూర్యాపేట నుంచి చూస్తే దాదాపు 100 కిలోమీటర్ల దూరం ఆదా అవుతుంది. గతంలో సూర్యాపేట నుంచి విజయవాడ మీదుగా రాజమండ్రి చేరుకోవాలంటే 4-6 గంటలు పట్టేది కాగా, కొత్త హైవేతో కేవలం రెండున్నర గంటల్లోనే గమ్యం చేరుకోవచ్చు. ఈ కారిడార్ ద్వారా ఏపీలోని ఏడు జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర, పశ్చిమ బెంగాల్, కలకత్తా వరకూ నేరుగా అనుసంధానం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల్లోనే తొలి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే

ఈ రహదారి తెలుగు రాష్ట్రాల్లోనే తొలి యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవేగా ప్రత్యేకత సంతరించుకుంది. నిర్ణీత ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద మాత్రమే ప్రవేశం కల్పిస్తూ, ప్రతి 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేశారు. ప్రయాణించిన దూరాన్ని బట్టి టోల్ వసూలు చేసే 'క్లోజ్డ్ టోలింగ్ సిస్టం'ను అందుబాటులోకి తెచ్చారు. భద్రత కోణంలో ఐదు చోట్ల అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఏటీఎంఎస్), ప్రతి 2 కిలోమీటర్లకు 360 డిగ్రీల సీసీ కెమెరాలు, సోలార్ దీపాలు, ప్రతి 5 కిలోమీటర్లకు ఎమర్జెన్సీ ఓపెనింగ్‌లు ఏర్పాటు చేశారు. అతివేగం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను ఏఐ కెమెరాలు గుర్తించి నేరుగా చలాన్లు జారీ చేస్తాయి. ప్రతి 50 కిలోమీటర్లకు 5 ఎకరాల విస్తీర్ణంలో హోటళ్లు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్‌ల వంటి సదుపాయాలు కల్పించారు. క్యూఆర్ కోడ్ ద్వారా సమీప పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్ వివరాలు తెలుసుకునే వెసులుబాటు కూడా ఉంది. గరిష్ఠంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే వీలుంది.

### రైతులకు, స్థానికులకు వరం

పచ్చని పంట పొలాల మధ్య నుంచి సాగే ఈ రహదారి ప్రయాణికులకే కాక రైతులు, స్థానికులకు కూడా ఎంతో ఉపయోగపడనుంది. ఈ ప్రాజెక్టు వెంబడి ఉన్న ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌలభ్యం, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి చెందుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 2017లో ప్రతిపాదన రూపొందిన ఈ ప్రాజెక్టు అన్ని అడ్డంకులను అధిగమించి నేడు పూర్తిస్థాయిలో సాకారమైంది. ఈ హైవే అందుబాటులోకి రావడంతో ప్రయాణ సమయం, వ్యయం ఆదా కావడమే కాక, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఆర్థిక, రవాణా బంధాలు మరింత బలోపేతం కానున్నాయని అధికారులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# బాబుల్‌రెడ్డి నగర్‌లో ఘనంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు

**- బజంత్రీలు, పోతురాజుల విన్యాసాలతో భక్తిమయంగా బోనాల వేడుకలు**

**గండిపేట(క్రైం మిర్రర్):** ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో ఉమ్మడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఘటాల ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం లష్కర్ బోనాల రోజున, హైదరాబాద్ బోనాలకు వారం రోజుల ముందు నిర్వహించే ఈ ఘటాల ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. బజంత్రీల మంగళ వాయిద్యాలు, డప్పుల చప్పుళ్లు, జైమాతాది నినాదాల మధ్య అమ్మవారి ఘటాలను మల్లేష్ పోతురాజు తన తలపై మోసుకుంటూ ఊరేగించారు. పోతురాజులు కిష్టప్ప, రమేష్, బీరప్ప చేసిన సాంప్రదాయ విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వారి ఉత్సాహభరిత నృత్యాలు, సంప్రదాయ కళా ప్రదర్శనలు చూసేందుకు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బాబుల్‌రెడ్డి నగర్‌లోని ప్రతి వీధిలో అమ్మవారి ఘటాలను ఊరేగిస్తూ, ప్రతి ఇంటికి అమ్మవారి ఆశీర్వాదాలు చేరాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి అమ్మవారిని ఆహ్వానించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మాజీ కౌన్సిలర్, జీహెచ్ఎంసీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా, ఉమ్మడి



దేవాలయ కమిటీ అధ్యక్షుడు సెంట్రింగ్ శంకర్, మల్లేష్, హనుమంతు, కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటరమణ గుప్తా, కిషోర్, రవి, అశోక్ కుమార్, సోమ సందీప్, శేఖర్, శ్రీకాంత్, బాలరాజ్, బాలు, శ్రీశైలం, రవి, బొంబాయి రాజ్‌కుమార్, సోను తదితరులు పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని, ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను మరింత పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. బాబుల్‌రెడ్డి నగర్‌లో ప్రతి ఏడాది నిర్వహించే ఈ ఘటాల ఊరేగింపు స్థానికులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



# అంగరంగ వైభవంగా "కట్ట మైసమ్మ" తల్లి బోనాల పండుగ

**మాజీ ఇంచార్జ్ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉత్సవాలు**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 02:** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని బీరంగూడలో శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జోగినీలు, పోతరాజుల సాంప్రదాయ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని మాజీ ఇంచార్జ్ సర్పంచ్ మంజుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ.. గతంలో బోనాల ఊరేగింపు జరిగే మార్గంలో డ్రైనేజీ సమస్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ఈ ఏడాది నూతనంగా ఏర్పాటు చేసిన రహదారి గుండా అమ్మవారికి బోనాలు సమర్పించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కొత్త మార్గం ఏర్పాటు చేయడంతో ఉత్సవాలు మరింత సౌకర్యవంతంగా, వైభవంగా జరిగాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శిఖరి రవి, అంజి, శివ, వడ్డెర సంఘం పెద్దలు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గగన్ పహాడ్ బస్తీలో కనులపండువగా బోనాల వేడుకలు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** ఆషాఢ మాస బోనాల సందర్భంగా గగన్ పహాడ్ బస్తీలో పోచమ్మతల్లి, మైసమ్మతల్లి బోనాల వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాల వద్ద భక్తులతో సందడి నెలకొనగా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై మోసుకుని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, బాజా భజంత్రీలు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు కనులపండువగా సాగింది. యువకుల కేరింతలు, భక్తుల జైజైధ్వానాల మధ్య అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శీలం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రతి ఏడాది బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## జాయ్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించిన ఐబీఎస్ హైదరాబాద్ సి డబ్లు డి ఌ క్లబ్ ఐనా

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఐ ఎఫ్ హెచ్ ఈ పరిధిలోని ఐబీఎస్ హైదరాబాద్‌కు చెందిన సిడబ్ల్యూడి కమ్యూనిటీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ మరియు క్లబ్ ఐనా సంయుక్త ఆధ్వర్యంలో మొకిల గ్రామంలోని జాయ్ ఫౌండేషన్ సొసైటీ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి వాలంటీర్లు వృద్ధులతో ఆప్యాయంగా మమేకమై వారి యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు, వారితో సంభాషిస్తూ వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి ఆనందాన్ని పంచారు. సమాజంలో వృద్ధులను గౌరవించడం, సేవాభావాన్ని పెంపొందించడం, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని శరణ్య ఎక్స్టర్నల్ స్పోక్ క్లబ్ కీర్తి సిడబ్ల్యూడి డిజిటల్ పిఓసి సమన్వయం చేయగా, క్లబ్ సభ్యులు, విద్యార్థి వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## హలో రజక చలో సిద్దిపేట....

### రజక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పని చేద్దాం...

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

**సిద్దిపేట, ఆగష్టు 02(క్రైమ్ మిర్రర్):**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో జరిగే 4వ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రవేట్ పంక్షన్ హాల్ జంగంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గోపి రజక, రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ బస్వరాజ్ శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో అన్ని రంగాలలో ముందుకు పోతున్న రజకుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రజకులు చైతన్యవంతం కావడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో రజక బాంధవులందరు వారి పిల్లలను విద్యావంతులను చేయాలనీ పేర్కొన్నారు.. ఇప్పుడున్న ఈ తరుణంలో రజకుల కుటుంబాలలో విద్యా పెరిగితేనే చైతన్యం పెరుగుతుందన్నారు. అలాంటి సందర్భంలో చైతన్యం పెరిగితేనే మన హక్కులను సాధించుకుంటామని చెప్పారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆవిర్భావం నుండి అంచల లంచలుగా ఎదుగుతూ నవంబర్ మాసం చివరి వారంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రజక కులబందావులతో కలిసి నాలుగో మహాసభను విజయవంతం చేయాలన్నారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షుడు సంగెం ఎల్లన్న, రాష్ట్ర ఉప అధ్యక్షుడు సంబరాజు కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నరసింగరావు, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, నార్లగిరి కుమార స్వామి, సి హెచ్. యాదగిరి, జూపల్లి నర్సింలు, దుర్గయ్య , గణపతి చందూ, గణపతి నర్సింలు, రిటైర్డ్ హెచ్ఎం ఏం ప్రభాకర్, చెన్నయ్య, లక్ష్మయ్య, సిద్దయ్య, మహేష్, సోమయ్య, భిక్షపతి, మల్లయ్య,



# ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన కల్వకుర్తి

### విశ్వశాంతి మహాయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** శ్రీకృష్ణ కాలచక్రం 91వ విశ్వశాంతి మహాయాగం ను పురస్కరించుకొని కల్వకుర్తి ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. 15 రోజులుగా నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్న రీతిలో హోమాలు యాగాలు కళ్యాణ మహోత్సవాలు వైభవో పేతంగ అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతినిత్యం ఉదయం నుండి రాత్రి వరకు వేదమంత్రోచ్ఛారణలు మారు మ్రోగాయి. రుత్వికుల వేద ఘోష లో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. వేదమంత్రాలు వారిని భక్తి మార్గంలో ఉండేలా చేశాయి. విశ్వశాంతి మహోత్సవ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అనురాధ దంపతులు పాల్గొని చండీ హోమం ఆచరించారు. మొదట యాగ శాల ప్రదక్షణ చేసి యాగం అనంతరం స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి అచ్చంపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళి సుఖశాంతులతో జీవించాలని సంకల్పంతో రైతులు వ్యాపారులు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ మహా యాగం సత్ఫలితాలు ఇస్తున్నదన్నారు. మానవసేవే మాధవసేవ అన్నారు. ప్రపంచ మానవాళి మేలు కోసం చేస్తున్న యాగంలో తాము భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. దైవ కృప అందరికీ లభించాలని భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అని భావించడం ఒక హైందవ ధర్మంలోనే ఉందన్నారు. ఇప్పటి నుండే పిల్లలకు సంప్రదాయాలను, సంస్కృతిని, దైవ భావాన్ని పెంపొందించే కార్యక్రమాలను రూపొందించాలని తాము ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి చెప్పారు. ఉదయం సూర్య హోమం శ్రీరామ హోమం శ్రీ చండీ హోమం శ్రీ సుదర్శన లక్ష్మీనారాయణ రుద్రహోమం సహస్ర కళాశాభిషేకం శ్రీ సీతారామచంద్ర స్వామికి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు యాగం కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు పదివేల మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాయతి విజయకుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులుయాగ కమిటీ నిర్వాహకులు జూలూరు రమేష్ బాబు, బీచని బాలకృష్ణ, పోలా సురేందర్, మాచిపెద్ది రామస్వామి, చిగుళ్లపల్లి సతీష్,జూలూరు ప్రకాష్, కల్మిచర్ల గోపాల్, అప్పాయిపల్లి శ్రీనివాస్, శేఖర్, శ్రీధర్, కృష్ణయ్య, అశోక్, మురళి, పెద్దయ్య, గణేష్, జంగయ్య తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు నిర్వాహకులు రుత్వికులు పాల్గొన్నారు

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన ప్రవాస యోజన కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 02/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన ఆత్మకూరు(ఎం),పల్లెర్ల,కూరెళ్ళ గ్రామాలలో ఆదివారం రోజు ప్రవాస యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ గ్రామాలలో ఎస్ఐఆర్ సందర్భంగా బిఎల్ఎ సమీక్ష సమావేశం మరియు భూతుల పునఃపరిశీలన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బలి ఇంద్రారెడ్డి,నాగం సత్తిరెడ్డి,గుర్రం చైతన్య,భూత్ అధ్యక్షులు లోడి బద్రి,లోడి వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పొడుగు వెంకటేశం, బిజెపి నాయకులు ఎరుకలు వాసుదేవ్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి,గోరుపెల్లి మల్లారెడ్డి, శ్రీహరి,లోడి మణికాంత్,అంబోజు కృష్ణ, లోడి చంద్రశేఖర్,కోరే లక్ష్మణ్, పరకాల రాంబాబు,సూర్య, నవీన్,మల్లయ్య,బోయిన మచ్చగిరి,నాగరాజు,కప్ప బాలరాజు, కే సంతోష్, మారబోయిన కృష్ణ,బోయిన్ శీను,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో తుక్కాపురం స్టేజ్ నుంచి రహీంఖాన్‌పేట్ వరకు పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు పూర్తి

**ఆత్మకూరు(ఎం),జూలై02/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం),మండలం ఆదివారం ఇటీవల ఆత్మకూరు(ఎం)--మోత్కూరు మండల పర్యటనకు వచ్చిన రోడ్లు ఌ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆత్మకూరు--మోత్కూరు రహదారి పనులను పరిశీలించారు.ఈ రహదారి పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి, సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్‌ను వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమైన రహదారి పనులు తుక్కాపురం స్టేజ్ నుంచి రహీంఖాన్‌పేట్ వరకు పూర్తయ్యాయి.



# పొద్దుటూరు దళిత రైతుల భూ పోరాటం ఉధృతి

-- "మా భూములు మాకే కావాలి" అంటూ నినాదాలు

-- సీబీఐ విచారణ, అధికారులపై చర్యలకు డిమాండ్




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో దళిత రైతుల భూ పోరాటం ఉధృతమవుతోంది. దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూముల విషయంలో అన్యాయం జరిగిందని ఆరోపిస్తున్న రైతులు, సుమారు 300 కుటుంబాలు జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. "మా భూములు మాకే కావాలి" అంటూ న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భూ వ్యవహారంలో తప్పుడు పత్రాలు, ఓఆర్‌సీల జారీపై స్వతంత్రంగా సీబీఐతో విచారణ జరిపించాలని, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం అమలుపై సమగ్ర విచారణ చేపట్టి తమ ఫిర్యాదులకు న్యాయం చేయాలని కోరారు. త్వరలో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల ముట్టడి, అనంతరం ఇందిరాపార్క్‌లో మహాధర్నా, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేపడతామని రైతులు ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యను మరోసారి కలిసి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరనున్నట్లు తెలిపారు. "ప్రాణత్యాగానికైనా సిద్ధమే... మా భూములు వదులుకోం" అంటూ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని రైతులు స్పష్టం చేశారు.

# ప్రజా పోరాటాలకు యువత సిద్ధం కావాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు

ఈ నెల 10న జరిగే "జైలు భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ రాథోడ్




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజా పోరాటాలకు యువత సిద్ధం కావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం సంఘం మండల కార్యదర్శి లోడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బొడ్డు మధు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు కేవీరెడ్డి, డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనజ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కార్మికులు, రైతులు, యువజనులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఢిల్లీ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు, విద్యా-- ఉపాధి అవకాశాల కొరత, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి సమస్యలపై జిల్లా వ్యాప్తంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తును కాపాడుకోవాలంటే ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం, ఉద్యోగాల భర్తీ, విద్యా హక్కు, సామాజిక న్యాయం సాధన కోసం జరిగే పోరాటాలలో యువత అగ్ర భాగాన నిలవాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు కేవీ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా వినిపించిన ప్రజల గొంతుకను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆలకించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, యువత భవిష్యత్తు, ప్రజాసంక్షేమం కోసం ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న "జైలు భరో" కార్యక్రమంలో యువత, మహిళలు, వ్యవసాయ కార్మికులు, అన్ని రంగాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షురాలు భూక్య వనిజ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రజలకు న్యాయం సాధించవచ్చని నాయకులు పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ప్రజా పోరాటాలలో విస్తృతంగా పాల్గొనాలని ప్రజా ఉద్యమాలకు సంపూర్ణంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు బొడ్డు సెలవరాజ్, మండల కమిటీ సభ్యులు దేగల హరిప్రసాద్, టి ప్రవీణ్, పి నవీన్, కళ్యాణ్, భార్గవ్, వంశి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కంటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం : డిసిసిబి చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి

మునుగోడులో 16 విడత కంటి వైద్య శిబిరం

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దు అని,ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించి నాణ్యమయిన చూపును అందించాలనే ముందు చూపుతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యములో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.క్యాంప్ కార్యాలయంలో సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యములో 16 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు.. కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి ,ప్రతి తండ్రికి పెద్ద కొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారని గుర్తుకు తెచ్చారు.415 మందికి పరీక్షలు నిర్వహించగా,157 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు.శంకరా కంటి ఆస్పత్రికి పంపించడం జరిగిందని తెలిపారు.




# లక్ష్మినగర్ కాలనీ అభివృద్ధికి కృషి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 2:** జీహెచ్ఎంసీ తొర్రూరు డివిజన్ కమ్మగూడ లక్ష్మినగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాలనీ అధ్యక్షుడిగా ఎస్. శంకర్ నాయక్, ఉపాధ్యక్షులుగా జె. లచ్చు నాయక్, ఎన్. భూరో నాయక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీను నాయక్, కోశాధికారిగా లస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. సీసీ రోడ్లు, యూజీడీ సమస్యలను ప్రాధాన్య క్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మోహన్ నాయక్, దేశ్య నాయక్, డా.రాగ్యానాయక్, రాజు నాయక్, కళ్యాణ్ నాయక్, డస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీని కలిసిన బలరామ్ యాదవ్.

గుడి నిర్మాణం, వాటర్ సమస్యపై వినతి.

**శేర్లింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని అమ్మవారి గుడి నిర్మాణం గురించి, వాటర్ సమస్య గురించి ఎమ్మెల్యే కి వివరించారు. వాటర్ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గాంధీ వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ తో ఫోన్ లో మాట్లాడారు. రోజు ఉదయం సమయంలో నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరా సమయాన్ని కొద్దిగా పెంచాలని అధికారులకు ఆదేశించారు.అమ్మవారి గుడి నిర్మాణం విషయంపై ప్రత్యేకంగా చర్చిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి

**వార్డు మెంబెర్ బూడిద శేఖర్ గౌడ్**



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు02/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఏడవ వార్డులో వార్డు మెంబర్ బూడిద శేఖర్ గౌడ్ వార్డులోని వీధులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను అయన దృష్టికి తీసుకోని రాగ డ్రైనేజి పనులను త్వరలో ప్రారంబిస్తామని హామీ ఇచ్చారు.సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలలో మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను వేయవద్దని, నీటిని పొదుపుగా వాడుకోవాలని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహంతో ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, కోల ప్రభాకర్,కొల స్వరూప, కొల యాదలక్ష్మి, యాస పద్మ, ఎద్దు సరోజ,పాశం పావని,మందడి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన..

**కళారసికులను అలరించిన అనూష శ్రీనివాస్ శిష్యులు...**

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ వేదికగా కూచిపూడి నాట్య గురువు శ్రీమతి అనూష శ్రీనివాస్ శిష్య బృందం ఇచ్చిన కూచిపూడి నృత్య ప్రదర్శన కళారసికులను ఎంతగానో అలరించింది.ఈ కార్యక్రమంలో మూషిక వాహన, వినాయక కౌతుకం, రారావేణి, హంసానందిని జతిస్వరం, కులుకాగా నడవరో, సాంబశివ, వర వీణ, తరంగం, తిల్లాన వంటి అంశాలను మాన్య, శ్రీలాస్య, కింసిక, హసిత, జస్మిత, లలిత, ధనశ్రీ, మమత, శ్రావ్య, హారిక, రేష్మ, హిమ భార్గవి తదితరులు ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ నాట్య గురువులు, సంగీత విద్వాంసులు శ్రీ డీ.ఎస్. వి.శాస్త్రి , శ్రీమతి పీ. బీ భారతి , అన్నారావు , శ్రీమతి మధు శాస్త్రి కళాకారుల ప్రతిభను ప్రశంసించి అభినందించారు.



# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**మహేశ్వరంలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**కాంగ్రేస్ నేత నీలం మధు ముదిరాజ్**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 02:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, ఈశ్వర్, మల్లేష్, హరికృష్ణ, ఎట్టయ్య, జంగయ్య, యాదయ్య, కుమార్, పరమేశ్, నరేష్, శ్రీను, కావలి జంగయ్య, మహేష్, శివరామకృష్ణ, జాతర నిర్వాహకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కారు యూనియన్ సర్పంచ్‌గా బానోతు శంకర్ నాయక్ ఘన విజయం

**కోదాడ పట్టణంలోని సాయి గార్డెన్‌లో ఉత్కంఠగా ఎన్నికలు**

**ప్రత్యర్థిపై 130 ఓట్ల మెజారిటీతో విజయం**

**యూనియన్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని విజేత హామీ**



**కోదాడ ఆగస్టు 02 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణంలోని సాయి గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన కారు యూనియన్ సర్పంచ్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఎన్నికల్లో బానోతు శంకర్ నాయక్ సభ్యుల విశ్వాసాన్ని చూరగొని ప్రత్యర్థిపై 130 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఫలితాలు వెలువడగానే యూనియన్ సభ్యులు, ఆయన అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.విజయం అనంతరం బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి యూనియన్ సభ్యుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తనది కాదని, యూనియన్ సభ్యులందరిదేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సభ్యులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కట్టుబడి ఉంటానని చెప్పారు.యూనియన్‌కు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు.డ్రైవర్లు, వాహన యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంక్షేమ అంశాలు, యూనియన్ అభివృద్ధికి సంబంధించిన ప్రతి విషయంపై సభ్యులతో కలిసి పనిచేస్తానని తెలిపారు. సభ్యులందరినీ కలుపుకొని పారదర్శకంగా యూనియన్‌ను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఎన్నికల ఫలితాల అనంతరం యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున ఆయనను అభినందించగా, రాబోయే రోజుల్లో యూనియన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# మూసాపేట అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం





**పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (క్రైమ్ మిర్రర్) :** ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేటలో మైసమ్మ తల్లి దేవాలయం, శ్రీ ఉప్పలమ్మ తల్లి దేవాలయం, శ్రీ బీరప్ప స్వామి ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్ రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, రఘు, సంతోష్, వినయ్, రజనీకాంత్, ఎల్లారావు, సర్పంచ్ శ్రీను, రాజు, విజయలక్ష్మి, బాలరాజు, వాసు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# వడ్డేపల్లిలో "ఎల్లమ్మ కుంట" కబ్జా..! కలకలం..!!




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 02:** దీంతో రెవెన్యూ అధికారులు విచారణ ప్రారంభించి సంబంధిత భూస్వాములకు సర్వే నోటీసులు జారీ చేశారు. ఇందిరాదేవి రెండు సార్లు నోటీసులు స్వీకరించేందుకు నిరాకరించడంతో, మూడోసారి ఆమె నివాసానికి నోటీసులు అతికించి రెవెన్యూ సర్వేయర్ భూ సర్వే నిర్వహించినట్లు సమాచారం. సర్వే సమయంలో ఫెన్సింగ్ దాటి వెళ్లేందుకు అక్కడ పనిచేస్తున్న కొంతమంది దినసరి కూలీలు సర్వేయర్‌కు సహకరించారు. అయితే అదే విషయాన్ని కారణంగా చూపుతూ ఆ కూలీలపై అక్రమంగా కేసులు నమోదు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. భూ వివాదంతో ఎలాంటి సంబంధం లేని



అమాయక కూలీలు గత మూడు సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు భూ వివాదంలో సంబంధం లేని వారిపై అక్రమంగా కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని గ్రామస్తులు అంటున్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, పోలీసులు విచారణ చేపట్టగా, ఎల్లమ్మ కుంట ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోని ప్రభుత్వ భూమేనని ఎమ్మార్వో స్థాయిలో ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. అంతేకాకుండా గ్రామ నక్షా బాటను కూడా ఆక్రమించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎల్లమ్మ కుంటను ఆక్రమణదారుల చెర నుంచి వెంటనే విముక్తి చేసి పూర్వస్థితికి తీసుకురావాలని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అలాగే దినసరి కూలీలపై నమోదైన అక్రమ కేసులను ఎలాంటి షరతులు లేకుండా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగ నాయినేని వెంగల్ రావు తన భూమి 15 గుంటల తొ పాటు ఎల్లమ్మ కుంటను కబ్జా చేసిన వెంకన్న గారి ఇందిరా దేవి ఆమె కుమారుడు సురేందర్ రావు పై కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిస్టర్ పోస్టులో పిర్యాదు చేసినట్టు వెంగల్ రావు తెలిపారు.

**ఇరిగేషన్ శాఖ అధికారి శ్రీకాంత్ వివరణ:**

ఇట్టి విషయాన్ని క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఇరిగేషన్ శాఖ అధికారి శ్రీకాంత్ ని వివరణ కోరగా ఆయన స్పందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎల్లమ్మ కుంట ఆక్రమణ జరిగిన విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. సంబంధిత వ్యక్తులు అది తమ పట్టా భూమి అని వాదిస్తున్నప్పటికీ, విషయం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అధికారులు ఇచ్చే ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని, అప్పటి వరకు ఆ స్థలంలో ఎలాంటి పనులు చేపట్టరాదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. స్థానికులు మాత్రం ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలపై అక్రమ ఆక్రమణలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, ఎల్లమ్మ కుంటను పూర్తిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

# శ్రీసాయి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బొక్క రాజేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిల్లెల్లగూడ శ్రీ సాయి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం బొక్క రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడి వివిధ అంశములను ఆమోదంతో పాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ సాయి నగర్ రెసిడెంట్స్ అధ్యక్షులుగా బొక్క రాజేందర్రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జనిగే జంగయ్య యాదవ్, ఉప కార్యదర్శిగా శ్రీనివాసరావు, కోశాధికారిగా విశ్వేశ్వర రావు, కార్యవర్గ సభ్యులుగా కృష్ణమూర్తి, చంద్రమౌళి, దీక్షితులు, స్వామి, సంతోష్ బాబు, సురేష్, అనిల్ గౌడ్, శ్రీను, రమేష్, సలహాదారులుగా రామకృష్ణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, ఆడిటర్ గా సోమేశ్వరరావు ను ఎన్నుకోవడం జరిగింది.



# సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

**షాపు యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ పాండు**



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 02(క్రైమ్ మిర్రర్):** సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాలను నియంత్రించవచ్చునని ఎస్ఐ పాండు అన్నారు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలో వర్తక సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై పాండు పాల్గొని సీసీ కెమెరాల ఏర్పాటు పై వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపు యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలతోనే నేరాలను నియంత్రించవచ్చు అని తెలిపారు.చోరీ జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించడం సులభతరమవుతుందన్నారు. సీసీ కెమెరాలను షాపులోనే కాకుండా షాపు వెనుక భాగముతో పాటు రోడ్డు పూర్తిగా కనిపించే విధంగాసీసీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు. ఇప్పటివరకు 25 మంది షాపు యజమానులకు నోటీసులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంగం అధ్యక్షుడు వంగరి రఘు, కోశాధికారి సురక్షితం, తెలంగాణ బిక్షం, ఉప్పల వెంకటేష్, చిలువేరు శంకర్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి . ఆగస్టు02 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు పట్టణానికి చెందిన వల్లపు రేఖ,సత్యనారాయణ రెడ్డి దంపతుల మనవడు,యు.ఎస్. నిత్య రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి దంపతుల కుమారుడు నైతిక రెడ్డి డోలారోహణ ఉయ్యాల కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పిల్లల జీవితంలో డోలారోహణ వంటి శుభకార్యాలు చిరస్మరణీయమైనవని అన్నారు. ఇలాంటి వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం చిన్నారిపై కుటుంబ సభ్యులకు ఉన్న ప్రేమ,ఆప్యాయతలకు ప్రతీక అని పేర్కొన్నారు.చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,కృష్ణ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగాపురం బి. రాంచంద్రారెడ్డి, రాములు యాదవ్,భాను ప్రకాష్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,నాగరాజు,మహేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు






## ముక్కగల్ల యాదన్న--సంగారెడ్డి జిల్లా

**బీఎచ్ఈఎల్ బోనాల వేడుకల్లో పాల్గొన్న**

**సింధు ఆదర్శ్ రెడ్డి**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 02:** ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా బీఎచ్ఈఎల్‌లో బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సంఘ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. అనంతరం బెస్త గంగపుత్ర సంఘం సభ్యులు సంప్రదాయబద్ధంగా బోనాల ఊరేగింపుతో బీఎచ్ఈఎల్ పెద్దమ్మ తల్లి ఆలయానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బెస్త గంగపుత్ర సంఘం సభ్యులు రాజ్‌కుమార్, కిరణ్‌కుమార్, కృష్ణారావు, మదన్, ప్రవీణ్, శ్రీధర్‌తో పాటు భక్తులు, స్థానిక ప్రజలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. బోనాల వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి.

## మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు బాలాపూర్ డివిజన్ లోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భం వేదికగా బాలాపూర్ సర్పంచిగా ఎన్నికై రాజకీయ రంగంలో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు అడుగుపెట్టి 20 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు ఘనంగా అభినందించారు. ప్రజల మధ్యే ఉంటూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. చిగిరింత నర్సింహారెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, అనంతరం బడంగ్ పేట్ వైస్ చైర్మన్‌గా ప్రజలకు సేవలనందించారు. చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బాలాపూర్ సర్పంచిగా, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, బడంగ్ పేట్ మేయర్‌గా మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారు. రెండు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో అంకితభావంతో సేవలు అందిస్తున్న చిగిరింత దంపతులు భవిష్యత్తులో మరిన్నిన్నత పదవులు అధిష్టించాలని, ప్రజాసేవను మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షస్తూ పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## బీవీఆర్ఐటీలో ఘనంగా 26వ స్నాతకోత్సవం

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 02:** బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్‌లో ఆదివారం 26వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూజీ, పీజీ కోర్సులకు చెందిన మొత్తం 1,510 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వర్ణ పతకాలు, విశిష్ట అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డా. ఎ. జయలక్ష్మి మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో విజయవంతం కావాలంటే జీవితాంతం నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని పట్టభద్రులకు సూచించారు. విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రుల కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ, వృత్తి జీవితంలో రాణించాలంటే సామర్థ్యం, పరిస్థితులకు అనుగుణంగా మారే నైపుణ్యం, విభిన్న రంగాల పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకునే దృక్పథం అవసరమన్నారు. పూర్వ విద్యార్థులకు బీవీఆర్ఐటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే మాట్లాడుతూ.. ప్లేస్‌మెంట్లు, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో విద్యార్థులు విశేష విజయాలు సాధించారని పేర్కొన్నారు. అనంతరం స్నాతకోత్సవాన్ని అధికారికంగా ప్రారంభించి పట్టభద్రులతో ప్రతిజ్ఞ చేయించారు. డైరెక్టర్ డా. కె. లక్ష్మి ప్రసాద్ విద్యార్థులు విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ నిరంతరం తమ విజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ డా. బి.వి. రాజు మెమోరియల్ అవార్డు--2026ను బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన శ్రీ గడ్డం సాయి లిఖిత్ కుమార్ రెడ్డి అందుకోగా, బెస్ట్ అవుట్ గోయింగ్ అకడమిక్ అవార్డు--2026ను కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన కుమారి గోపిశెట్టి సౌమ్య అందుకున్నారు.కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ అధికారి డా. జె. బంగార్రాజు, పరీక్షల చీఫ్ కంట్రోలర్ డా. కాపుల ప్రభాకరరావు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ అకడమిక్ వస్త్రధారణలో హాజరైన పట్టభద్రులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ కాంతారావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సురేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.





## 2006--2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శంకర్‌పల్లి జడ్‌పీహెచ్‌ఎస్‌లో సందడిగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు**

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శంకర్‌పల్లి జడ్‌పీహెచ్‌ఎస్ (బాలుర పాఠశాల) 2006--2007 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న సహచర విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆ సమయంలో పాఠశాలలో విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, సురేష్, శ్రీశైలం, అంజయ్య, సత్యనారాయణ, పెంటయ్య, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీదేవి, అంబిక, కిషన్ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు తమ గురువులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆ సంవత్సరం విద్యను అభ్యసించిన వందకు పైగా పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటూ ఉపాధ్యాయులతో, సహచరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు, పాటలు, అనుభవాల పంచుకోవడం వంటి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, రెండు దశాబ్దాల తర్వాత తమ విద్యార్థులందరినీ ఒకేచోట చూడడం ఎంతో ఆనందంగా ఉందని, వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం తమకు గర్వకారణమని తెలిపారు. పూర్వ విద్యార్థులు కూడా గురువుల ఆశీస్సులు తమ జీవిత విజయాలకు పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. ఫ్రెండ్‌షిప్ డే రోజున నిర్వహించిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అందరికీ చిరస్మరణీయంగా నిలిచిందని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శంకర్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందకు పైగా పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# స్నేహానికి సంబరం... హైదర్‌నగర్‌లో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

**ఎస్ఎల్‌వి ప్రో బ్యాడ్మింటన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు**

**కూకట్ పల్లి, అగస్ట్ 02 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఎల్‌వి ప్రో బ్యాడ్మింటన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు ఆదివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. స్నేహబంధాల విలువను చాటిచెప్పేలా సభ్యులందరూ ఒకేచోట చేరి ఆత్మీయంగా వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహం అనేది జీవితాంతం నిలిచే అపురూపమైన బంధమని, కష్టసుఖాల్లో అండగా నిలిచే నిజమైన స్నేహితులే మనిషికి అసలైన ఆస్తి అని పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మీయ సమావేశాలు పరస్పర విశ్వాసాన్ని, అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సమాజంలో ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.



వేడుకల్లో పాల్గొన్న సభ్యులు స్నేహానికి ప్రతీకగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషకరమైన క్షణాలను ఆస్వాదించారు. కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో విష్ణు యాదవ్, అజయ్ చింతల, చంద్రశేఖర్, కేశవరావు, సాయి, నరేష్, నరహరి, రమేష్, నాగరాజు యాదవ్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ల శ్రమకు ఇదేనా ప్రతిఫలం? ఎం టి ఎ ఆర్ యాజమాన్యంపై కార్మికుల ఆగ్రహం

**కంపెనీ అభివృద్ధికి మేమే బలమైన పునాది మేమె**

**మా హక్కుల సాధన కోసమే ఈ పోరాటం అంటూ కార్మికుల స్పష్టీకరణ**

**బాలానగర్, అగస్ట్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ఎం టి ఎ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ ఓ యు పరిశ్రమలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికుల ఆందోళన నాలుగో రోజుకు చేరుకుంది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ స్టేట్ ఫిక్స్ టర్మ్ అండ్ నాన్ రెగ్యులర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలో కొందరు కార్మికులు 18 సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తున్నప్పటికీ ఫిక్స్ టర్మ్ పేరుతో వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించకుండా యాజమాన్యం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని అన్నారు. పదేళ్లకు పైగా సేవలందించిన కార్మికులను కూడా పర్మినెంట్ చేయకుండా పని భారం పెంచుతూ, వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. బోనస్ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన బోనస్‌ను కూడా చెల్లించకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ఉత్పత్తిలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికులకు “సమాన పనికి సమాన వేతనం” ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. అదనపు పని చేయించుకుని చట్టప్రకారం డబుల్ వేతనం ఇవ్వాల్సిన చోట సింగిల్ వేతనం మాత్రమే చెల్లిస్తూ, పని ప్రదేశాల్లో వేధింపులు, ఒత్తిళ్లు పెంచుతున్నారని తెలిపారు. అయితే, తాము కంపెనీకి వ్యతిరేకులు కాదని, ఉత్పత్తికి (ప్రొడక్షన్‌కు) కూడా ఎలాంటి ఆటంకం కలిగించాలని కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఎం టి ఎ ఆర్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని కార్మికులందరూ




కోరుకుంటున్నారని, ఆ అభివృద్ధికి తమ చెమట, శ్రమ, అంకితభావంతో ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్మికులకు న్యాయం జరగాలన్నదే తమ పోరాటం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఆందోళన కంపెనీకి వ్యతిరేకంగా కాదు... కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసమే అని స్పష్టం చేశారు. ఈరోజు పరిశ్రమ ఈ స్థాయికి ఎదగడానికి కార్మికుల కష్టం, నైపుణ్యం, త్యాగమే ప్రధాన కారణమని, అలాంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. గత నాలుగు రోజులుగా కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, చట్టబద్ధమైన బోనస్ చెల్లించడం, అదనపు పనికి డబుల్ వేతనం ఇవ్వడం, పని ప్రదేశాల్లో వేధింపులకు ముగింపు పలకడం వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కార్మిక సంఘాలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్, కీలుకాని లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాజశేఖర్, లింగస్వామి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేష్, స్వామి, హరినాథ్, కార్మిక నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోసిస్, సింహాచలం, పరమేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.

# ఎంటెక్ డేటా సైన్స్ లో మొదటి ర్యాంక్ సాధించిన అగ్నిమండల రాజేశ్వరి

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్‌కు చెందిన అగ్నిమండల రాజరాజేశ్వరి గీతం హైదరాబాద్‌లో ఎం.టెక్ డేటా సైన్స్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ ఘనవిజయం సాధించిన సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధిస్తే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, కుమారి అగ్నిమండల రాజరాజేశ్వరి సాధించిన ఈ విజయం వసంతనగర్ డివిజన్‌కే కాకుండా కూకట్‌పల్లి నియోజకవర్గానికే ఆదర్శమని పేర్కొన్నారు.గీతం యూనివర్సిటీ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రతిభను గుర్తించి, విశాఖపట్నం లోక్‌సభ సభ్యులు, గీతం



యూనివర్సిటీ ప్రెసిడెంట్ మతుకుమిల్లి భరత్ చేతుల మీదుగా, అలాగే ప్రముఖ సినీ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా గోల్డ్ మెడల్, మెమెంటో, ప్రతిభా సర్టిఫికెట్ అందజేశారు.

ఈ విషయం తెలుసుకున్న వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మరోసారి ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అగ్నిమండల రాజరాజేశ్వరి తల్లి అగ్నిమండల విజయలక్ష్మి ని కూడా ప్రత్యేకంగా అభినందించారు. స్వయంకృషితో తన ఇద్దరు పిల్లలను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దుతూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న విజయలక్ష్మి సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# ఉజ్జాయని మహంకాళి బోనాల పండుగ ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి, ఆగస్ట్ 02 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఉజ్జాయని మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ఆశనగర్ దాతి రమేష్ ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉజ్జాయని మహంకాళి అమ్మవారి బోనాలజాతర సందర్భంగా అమ్మవారిని అంగరంగ వైభవంగ అలంకరించి భక్తులకు ఆశీర్వచనం అందిస్తుందని ప్రతి సంవత్సరం శంశిగుడా పరిధిలో అమ్మవారి ఆషాఢమాస మూడవ ఆదివారం నిర్వహించడం జరుతుందని ఇందులో భాగంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీశులు తీసుకొని అమ్మవారి మొక్కులు చెల్లించుకోవడం జరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, రమేష్, సంగారెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన సంపద రియల్టార్ యండి మట్ట శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 02 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మన సంపద రియల్టర్ ఎండి మట్ట శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు దుండిగల్ గండి మైసమ్మ పరిధిలోని చిన్నారుల అనాధ ఆశ్రమం సాయి కొరియన్ కృషి హోమ్ అసోసియేషన్ లో అసోసియేషన్ సభ్యుల ఎన్ మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన సంపద రియల్టర్ సభ్యులు ఎండి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు ఇక్కడ నిర్వహించడం వారి అదృష్టంగా బావించారు.అనాధ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకొని వారితో కలిసి అల్పాహారం, భోజనం చేయడం చాలా సంతృప్తిగా ఉందని కమిటీ సభ్యుల మధ్య ఎండి వ్యాక్యానించారు. ఇంతమంచి కార్యక్రమం నిర్వహించిన సభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తూ టీం సభ్యులు మంచి ఉత్సాహంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలని,ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, మనస్సుకు తృప్తిగా అనిపించే మంచి పనులు చేయడంలో తన వంతు సహాయసహకారాలు ఉంటాయాని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మన సంపద రియల్టార్ యం డి మట్ట శ్రీనివాసరావు, ఎన్ మధుసూదనాచారి, యాదగిరి రమేష్, వెంకటరమణ, రాజమొగులి, శ్యామల రావు, సత్యనారాయణ, సూర్యనారాయణ, రాజేష్, మన సంపద రియల్టార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

